మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 117 | 24 మంగళవారం ,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

## యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు
## లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి23నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొ ‌చ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు.

వివరాలు 2లో

# మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత మీదే
## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క



**హైదరాబాద్,మార్చి23నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ అసెంబ్లీలో బ్జడెట్ చర్చలు వాడివేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఖజానా సరిపోతోందని ఆమె ధ్వజమెత్తారు. పాండవులు సంపాదించింది కౌరవుల తద్దినానికే సరిపోయినట్లు.. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతోందని అంటూ ఆమె ఎద్దేవా చేశారు. హరీష్ రావు తన నియోజకవర్గంలోనే రైతులకు అప్పులు ఉన్నాయని చెబుతున్నారని, మరి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి కూడా పదేళ్లలో ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారని సీతక్క ప్రశ్నించారు.

వివరాలు 2లో

# తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు బిల్లులపై చర్చించిన మంత్రివర్గం
- గిగ్ వర్కర్లకు రోణగా బిల్లు తెచ్చే ప్రతిపాదన
- మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం
- అడ్వకేట్స్ రక్షనకు చట్టం రూపొందించే ఆలోచన
- సిఎం రేవతం అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు నిర్ణయాలు

02

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

## పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
## బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
## బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
## ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి23నేషనలిస్ట్ వాయిస్**



ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది.

వివరాలు 2లో

# దిగొచ్చిన బంగారం వెండి ధరలు

## ఒకే రోజు రూ.10,320 తగ్గిన 10గ్రాముల బంగారం ధర

**నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధర ఇవాళ మరోసారి భారీగా పడిపోయింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.10,320 తగ్గి రూ.1,35,650కు చేరింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.9,450 పతనమై రూ.1,24,350 పలుకుతోంది. అటు కేజీ సిల్వర్ రేటు రూ.2,30,000గా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇవే ధరలు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.






# మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం

- హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శాసమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి23నేషనలిస్ట్ వాయిస్**

ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు.

వివరాలు 2లో

మొదటిపేజీ తరువాయి

# మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం

ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతులను వంచించిందని, ఇప్పుడు ఆరు నెలల తమ పాలనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమమే నిధులు, నియామకాల కోసం జరిగిందని గుర్తు చేసిన సీతక్క, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ గ్యారెంటీ ఇచ్చిందని నిలదీశారు. కేవలం నోటిఫికేషన్లు ఇస్తే సరిపోదని, తాము అధికారంలోకి రాగానే వేల సంఖ్యలో నియామక పత్రాలు అందజేసి పేద కుటుంబాల్లో వెలుగులు నింపామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు , నూతనంగా ప్రకటించిన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. మీరు పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో లెక్క చెప్పండి.. మేము ఈ రెండేళ్లలో ఎన్ని ఇస్తామో చూపిస్తాం అని ఆమె సవాలు విసిరారు. హరీష్ రావు పడుతున్న బాధ అంతా అధికారం పోయిందనే తప్ప, ప్రజల మీద ప్రేమతో కాదని సీతక్క వ్యాఖ్యానించారు. సీటు మారగానే చరిత్ర మారిపోదని, పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేయని పనుల గురించి ఇప్పుడు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల కోసం తాము చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆమె సూచించారు.

మొదటిపేజీ తరువాయి

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# బియ్యం ఎగుముతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిప్పైన్స్ చూసుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గొంటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు.

# తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి23నేషనలిస్ట్ వాయిస్**

ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టా÷–లసిన మొత్తం 10 కీలక అంశాలపై కకేబినేట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని సమాచరం. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. రాష్ట్రంలో సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా ఈ బిల్లును రూపొందించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లులో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోర్ అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ కొనసాగినట్లు సమాచారం. మొత్తంగా ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.విద్వేషపూరిత ప్రసంగాలు.. నేరాల నిరోధక బిల్లు, తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు, తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లులకు ఆమోదం తెలిపింది. ఎల్అండ్‌టీ నుంచి మెట్రో స్వాధీన పక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తరఫున లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచ్ఎంఆర్ఎల్‌కు అప్పగించింది. కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీ ఇచ్చిన నివేదికకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిపుణుల కమిటీ నివేదికను పరిశీలించే బాధ్యత క్యాబినెట్ సబ్‌కమిటీకి అప్పగించింది. రోహిత్ వేముల చట్టం విధివిధానాల కోసం సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ తీర్మానించింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కమిటీ సభ్యులుగా మంత్రులు దామోదర రాజనరసింహా, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ వ్యవహరించనున్నారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

మొదటి పేజీ తరువాయి

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్లు ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷–లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం

మొదటి పేజీ తరువాయి

మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# 27వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పర్యటన

**స్థానిక కౌన్సిలర్ శీలం శ్రీనివాస్‌తో కలిసి ప్రతి గల్లీ సందర్శన**

**వార్డు సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం**

**త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ పనుల ప్రారంభం**

**జమ్మికుంట, మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట పట్టణ పరిధిలోని 27వ వార్డులో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సోమవారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక కౌన్సిలర్ శీలం శ్రీనివాస్‌తో కలిసి వార్డులోని ప్రతి గల్లీని క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వార్డు పర్యటనలో భాగంగా పలువురు స్థానికులు తమ గల్లీల్లో సిసి రోడ్ల సమస్యను వివరించారు. కొన్ని చోట్ల డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, చిన్న గల్లీలను శుభ్రం చేయించి నడవడానికి వీలుగా ఉండేలా చూడాలని చైర్మన్‌ను కోరారు. అలాగే వార్డులోని అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కూడా ఇబ్బందిగా ఉందని మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనుల కోసం టెండర్లు పూర్తి:ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ.. వార్డులో ప్రధానంగా ఉన్న సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పనుల కోసం ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. ఈ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వార్డులో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా నిరంతరం గల్లీలను శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపాలిటీ ముందుకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీఎల్ఆర్‌పీ సిబ్బంది, గుల్లి రమేష్, ప్రవీణ్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్

**అనకాపల్లి,మార్చి 23నేషనలిస్ట్ వాయిస్**

:ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. అని అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకంటే.. అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోంది. ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోంది. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోందని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశాం. ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. ఇవాళ స్టీల్‌ప్లాంట్‌కే కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశాం అని అన్నారు. దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం. ఏపీలో ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవు. అద్భుత విజయాలకు పెట్టుబడిదారులు ఏపీని కేంద్రంగా చేసుకోవాలి.

# గాలికుంటు నివారణకు ఉచిత టీకాలు

**నేషనలిస్ట్ వాయిస్**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు  వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. మండల పశువైద్యాధికారి డా. జి. రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ బెజ్జారపు పావని భానుచంధర్ , ఉప సర్పంచ్ చాట్ల జనార్ధన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది పి. నరెంధర్ ఎల్,ఎస్,ఏ, మధుకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా అరెస్టు చేయడమేంటి

**ప్రజలకు ఇచ్చిన హామీలు అడగడమే తప్ప ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు గుణపాఠం చెప్తారు.**

**నేషనలిస్ట్ వాయిస్**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరుగుతున్న అన్యాయలను ప్రశ్నిస్తు 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలనీ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడి కి మరియు జిల్లా పార్టీ కలెక్టరెట్ ముట్టడికి పిలుపునివ్వగా బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్ ను అక్రమంగా  అరెస్ట్ చేసి బాల్కొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇట్టి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన అంబటి నవీన్ శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కు లేకుండా నియంతలా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని దీనికి రానున్న రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**హామీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రజలపై భారం**

**నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి నాయకత్వం వహించగా పోలీసులు ముందస్తు అరెస్టులను నిరసిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసినప్పటికీ, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కలెక్టరేట్‌ను ముట్టడించారు. దీంతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా చివరకు పార్టీ నాయకులు ఆందోళనను విజయవంతంగా నిర్వహించారు.

బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో మరింత ఉగ్రరూపంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.





# పనుల పురోగతిని పరిశీలించిన భట్టి విక్రమార్క



**నేషనలిస్ట్ వాయిస్**





మధిర నియోజకవర్గం పర్యటనలో భాగంగా బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను స్వయంగా సందర్శించి పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు, గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

జూనియర్ హాస్టల్, జూనియర్ మరియు సీనియర్ అకాడమిక్ భవనాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అలాగే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించి విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల నిర్మాణానికి చేసే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించిన ఆయన, ఈ పాఠశాలలు కేవలం భవనాలు మాత్రమే కాకుండా రేపటి తరాలను తీర్చిదిద్దే దార్శనిక దేవాలయాలుగా నిలవాలని అన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్**


నిజామాబాద్ జిల్లాలోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 140 ఫిర్యాదులు అందగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏ,సీ,పీ ప్రకాష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# యుద్ధంపై ప్రధాని మోదీ కీలక ప్రసంగం

**నేషనలిస్ట్ వాయిస్**

ఇరాన్ యుద్ధం తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ లోక్ సభలో కీలక ప్రసంగం చేశారు. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న కోటి మంది భారతీయుల భద్రతే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. యుద్ధం వల్ల ముడి చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా దౌత్య పరమైన చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు మానవీయ సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ శాంతి వైపు ఉంటుందని, చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని అన్నారు.



# పైడిమడుగు పాక్స్  సంఘానికి జిల్లా కలెక్టర్ అభినందనలు

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో విజయ్ పాటిల్ జగిత్యాల న్యూస్ (మార్చ్ 23):**

జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవార్డు పొందిన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా  కలెక్టర్ మాట్లాడుతూ  పైడిమడుగు పాక్స్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవలు అందించాలని  సూచించారు.  ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, పైడి మడుగు సంఘం పర్సన్ ఇన్ ఛార్జ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అసద్, కార్యదర్శి రాజేందర్, శ్యామ్ సుందర్, అనిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఇటీవల ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,ప్రధాన కార్యదర్శులు వల్లూరి  పట్టాభి,కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు చితమల్ల రవికుమార్, దేవత్ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు .పాటి నర్సయ్య,యాసబోయిన శ్రీశైలం  మరియు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి


ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్ల ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలించడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్టవచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

# గుడ్లపై గరికపాటి నరసింహరావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

## బహుజన సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంధమల్ల యాదగిరి

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా ఇటీవల పేద విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అత్యంత కీలకమైన మధ్యాహ్న భోజన పథకంపై, ముఖ్యంగా గుడ్ల పంపిణీపై గరికపాటి నరసింహరావు చేసిన వ్యాఖ్యలను బహుజన సంఘర్షణ సమితి (బి ఎస్ ఎస్ ) తీవ్రంగా ఖండిస్తోందనీ వ్యవస్థాపక అధ్యక్షులు గందమల్ల యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మట్లాడుతూ ముందుగా ఒక విషయం స్పష్టంగా చెప్పాలి గరీకపాటి నరసింహరావు ప్రవచనాలు,ఆయన ముక్కుసూటితనం, మూఢనమ్మకాలపై చేసిన విమర్శలు,గ్రంథాల్లోని లోపాలను ఎత్తిచూపే ధైర్యం, స్త్రీలను తక్కువగా చూసే సంప్రదాయాలను ప్రశ్నించే తీరు వంటి అంశాలు మాకు కూడా అభినందనీయం. సమాజంలో చైతన్యం కలిగించే ఆయన పాత్రను మేము గుర్తిస్తున్నాం.అయితే, అదే వ్యక్తి పేద విద్యార్థుల విషయంలో ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరం, ఆందోళనకరం.గుడ్డును “గాడిద గుడ్డు”గా సంబోధిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎగతాళి చేయడం,పాఠశాల భోజనంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే “బల్లులు పడక మరేం పడతాయి?” అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం,అలాగే గుడ్డు తిన్న పిల్లలు “సోమరిపోతులు అవుతారు, చదువు తగ్గుతుంది” అని వ్యాఖ్యానించడం పూర్తిగా ఆధారరహితం, బాధ్యతారాహిత్యం అని అన్నారు.పేద బహుజన కుటుంబాల్లో పిల్లలు సరైన పోషకాహారం లేక ఇబ్బందులు పడుతున్న వాస్తవాన్ని గమనించాలి.అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఒక గుడ్డు వారి శారీరక,మానసిక అభివృద్ధికి కీలకంగా మారుతోంది. అటువంటి అవసరాన్ని ఎగతాళి చేయడం అంటే పేదల ఆరోగ్య హక్కులను తక్కువ చేసి చూడటమే.ఇది కేవలం ఒక వ్యక్తి అభిప్రాయం మాత్రమే కాదు ఇది సమాజంలోని బలహీన వర్గాల అవసరాలపై అసంవేదనను,మనువాద దృక్కోణాన్ని ప్రతిబింబించే ప్రమాదకర ధోరనీ అని అన్నారు.శాస్త్రీయంగా నిరూపితమైన పోషకాహారంపై ధార్మిక లేదా వ్యక్తిగత అభిప్రాయాలను రుద్దే ప్రయత్నం సమాజాన్ని వెనక్కి నెడుతుంది.ప్రజా వక్తగా గరికపాటి కి ఉన్న బాధ్యత ఎంతో గొప్పది.కానీ ఆ బాధ్యతను విస్మరించి పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు.ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో గందరగోళాన్ని సృష్టించి పేదల సంక్షేమ పథకాలపై అనవసర అనుమానాలు కలిగిస్తాయి. ఇక ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కేవలం భోజనం మాత్రమే కాదు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాం బట్టలు మధ్యాహ్న భోజనం గుడ్లు వంటి పోషకాహారం ఇవన్నీ అందించడం ద్వారా వారి భవిష్యత్తును బలపరచడానికి ప్రయత్నిస్తోంది.ఈ సమగ్ర సంక్షేమ చర్యలను విమర్శించడం పేద పిల్లల ఎదుగుదలను అడ్డుకునే విధంగా ఉంటుంది భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి చిన్నారికి జీవన హక్కు (ఆర్టికల్ 21), విద్య హక్కు (ఆర్టికల్ 21ఏ) కల్పించబడింది.అలాగే ఆర్టికల్ 47 ప్రకారం ప్రజల పోషకాహారం మెరుగుపరచడం ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యతగా పేర్కొనబడింది. అందువల్ల పిల్లల ఆకలి తీర్చడం, వారికి పోషకాహారం అందించడం దేశ,రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగబద్ధమైన కర్తవ్యం. మధ్యాహ్న భోజన పథకం ఈ బాధ్యతను నెరవేర్చే కీలక కార్యక్రమం.పాఠశాల భోజనంలో ఎక్కడైనా నాణ్యత లోపాలు ఉంటే వాటిని సరిదిద్దడం ప్రభుత్వ బాధ్యత.కానీ ఆ లోపాలను కారణంగా చూపించి మొత్తం పథకాన్ని ఎగతాళి చేయడం సరైన దృక్కోణం కాదు.ఇది కేవలం ఒక వ్యాఖ్య కాదు ఇది పేద పిల్లల గౌరవం,వారి భవిష్యత్తు,వారి హక్కులపై ప్రభావం చూపే విషయం.ఒక ప్రజా వక్తగా గరికపాటి కి ఉన్న బాధ్యతను గుర్తించి,ఇలాంటి వ్యాఖ్యలను నివారించాల్సిన అవసరం ఉందనీ అన్నారు.గరికపాటి నరసింహరావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి పేద విద్యార్థులను అవమానించిన వ్యాఖ్యలకు ప్రజల ముందు క్షమాపణ చెప్పాలి,మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతను మెరుగుపరచి,గుడ్ల పంపిణీని కొనసాగించడంతో పాటు వారానికి ఒకరోజు పేద విద్యార్థులకు మటన్ లేదా చికెన్ అందించే విధంగా పథకాన్ని బలోపేతం చేయాలనీ బహుజన సంఘర్షణ సమితి తరుపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.పేద పిల్లల ఆకలి, ఆరోగ్యం,గౌరవంపై ఎగతాళి చేసే ఎవరి వ్యాఖ్యలనైనా బహుజన సంఘర్షణ సమితిప్రతిఘటిస్తుంది.అని హెచ్చరిస్తూ బహుజన వర్గాల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందనీ,పేద పిల్లల ఆహారం ఎగతాళి చేసే విషయం కాదు అది వారి హక్కు, వారి భవిష్యత్తు.ఆ హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.అని గుర్తు చేస్తున్నాం అని అన్నారు.



# భరత దేశ ముద్దుబిడ్డ భగత్ సింగ్ : మండల సిపిఎం పార్టీ

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

బ్రిటిష్ సామ్రాజ్య ముష్కరుల బానిసత్వ బందీ గా ఉన్న భారతదేశ,( భరతదేశం) ప్రజల బానిస విముక్తికై పోరాడి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ముష్కరుల ను గడగడలాడించి పోరాడిన భరత దేశ( భారతదేశం) ముద్దు బిడ్డలు వాళ్ల చేతిలో ఉరికంబం మెక్కి అమరులైన విప్లవ వీరులు ,స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు మనందరికీ ఆదర్శ ప్రాయులని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మండలంలో పలుచోట్ల పలువురు అమరవీరు లు భగత్ సింగ్ ,రాజు గురు ,సుఖదేవుల వర్ధంతి నిర్వహించారు.1928 సంవత్సరంలో బ్రిటిష్ వాడి సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రముఖ స్వాతంత్ర యోధుడు లాలా లజపతిరాయ్ వందలాది మంది ప్రజలపై బ్రిటిష్ సైన్యం జరిపిన లాటి చార్జీ లో లాలా లజపతిరాయ్ తీవ్రంగా గాయపడ్డారని అలాగే అనేకమంది గాయపడ్డారని తరువాత తీవ్రంగా గాయపడిన లజపతిరాయ్ మరణించడం జరిగింది అని, ఈ ఘటనకు ప్రతీకారంగా 1929 ఏప్రిల్ 3 తేదీన భగత్ సింగ్ అతని అనుచరులు ఇద్దరు బ్రిటిష్ పోలీస్ అధికారులను కాల్చి చంపారని, ఏప్రిల్ 8 న భగత్ సింగ్ అతని అనుచరులు బ్రిటిష్ ఇండియా పార్లమెంట్లో బాంబులు విసిరారని వాళ్లను పట్టుకొని ఉరిశిక్ష విధించి 1931 మార్చ్23న భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవులను ఉరి తీయడం జరిగిందని జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామరెడ్డి, మండల నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు, టి శాంత కుమారి అన్నారు. భారతదేశ దాస్య శృంఖ లాలను తెంచుటకై పోరాడి అమరవీరులైన రోజును మనం అమరవీరుల దినోత్సవం గా జరుపుకుంటున్నాం.



# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన తోటి పాత్రికేయులు

**పెద్దపల్లి జిల్లా, మార్చ్ 23 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు జిలుకర రమేష్ తండ్రి లింగయ్య మరణం పట్ల తోటి పాత్రికేయులు, జతపనివారు తమ మానవీయతను చాటుకున్నారు. సోమవారం ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా బెజ్జాల ప్రభాకర్ (నేషనలిస్ట్ వాయిస్), దుర్గం మల్లేష్ (ప్రజా జ్యోతి), బందెల శ్రీనివాస్ (తెలుగు ప్రభ క్రైమ్ రిపోర్టర్), బీఆర్ఎస్ యువ నాయకులు చిలుముల రాజేష్ తదితరులు కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. తోటి వృత్తి సహచరులుగా ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.లింగయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోబలం కలగాలని కోరుకున్నారు. వారి పరామర్శ కుటుంబానికి కొంతమేర ఓదార్పును కలిగించింది.గ్రామస్థులు, స్నేహితులు, బంధువులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై నివాళులు అర్పించి, కుటుంబానికి మద్దతుగా నిలిచారు.




# సాయిబాబా సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు ఘన సన్మానం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ లోని సాయిబాబా సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ , 62 వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపెల్లి శ్రీలేఖ జితేందర్ , డివిజన్ కార్పొరేటర్ దేశ శిల్ప వేదం లను ఘనంగా సన్మానించారు. సాయిబాబా సేవా సత్సంగ్ బాధ్యులు మాట్లాడుతూ సన్మాన గ్రహీత కార్పొరేటర్ లకు డివిజన్ సమస్యల పట్ల అవగాహన ఉందని , వారి ఆధ్వర్యంలో డివిజన్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ల ఏర్పాటు, నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కార్పొరేటర్లు తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్ రెడ్డి, అన్నాది అజిత్ రావు, రాజేందర్ రావు, సదానందం, ఉప్పుల అంజనీ ప్రసాద్, జక్కుల ప్రకాష్, నరోత్తం రెడ్డి, గాడగొని రమేష్ గౌడ్, బండారి శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, నర్సింహా రెడ్డి, గాయత్రి, తిరుమల తదితరులు పాల్గొన్నారు



# గ్రామంలో ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత పనులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 23**

మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య మెరుగుదలే ధ్యేయంగా డ్రైనేజీ కాలువల పూడికతీత పనులను సోమవారం చేపట్టారు. గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిలిచిపోయిన మురుగునీరు సజావుగా సాగిపోయేలా, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ పనులను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను డ్రైనేజీల్లో వేయకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, పంచాయతీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్ (మట్టి)ను తొలగించి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు.





# ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# యుద్ధాలు,బాంబుల దాడుల నియంత్రణకు అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగాలి

### ఐక్యరాజ్య సమితి తక్షణమే చర్యలు తీసుకోవాలి.

### దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకోవాలి.

### సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచ వ్యాప్తంగా ఒక దేశంపై మరొక దేశం యుద్ధాలు,దాడులు చేయకుండా జరగాలంటే అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగాలని,తక్షణమే ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకోవాలని అదే స్థాయిలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హితవు పలికారు. సోమవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగిందని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న బాంబుల దాడుల రోజు రోజుకు తీవ్రతరం అవుతున్నాయని,దాని వల్ల అంతర్జాతీయ స్థాయిలో చమురు,గ్యాస్ కొరత ఏర్పడుతుందని,వంట గ్యాస్ ను బ్లాక్ మార్కెట్ కు తరలించి కొరత సృష్టించి ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం పడుతుందని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ల కొరత లేకుండా చేయాలని,ప్రధాని నరేంద్ర మోడీ కూడా బాంబుల దాడుల నియంత్రణకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సంప్రదింపులు చరపాలని వెంకటరెడ్డి హితవు పలికారు. పార్లమెంటు సమావేశాల్లో అత్యధిక రోజులు పాల్గొన్నానని గొప్పలు చెప్పుకునే ప్రధాని మోడీ దేశ ప్రజల ప్రయోజనాల గురించి ఏం చేశాడో చెప్పాలని,దేశంలో నిరుద్యోగం రూపుమాపలేదని,నల్లధనం వెలికి తీయలేదని,బీజేపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని,కార్పోరేట్ సంస్థలు బాగుపడ్డాయని,ఆదానీ,అంబానీల ఆస్తులు పెరిగాయని పేదల బ్రతులు మారలేదని ఆరోపించారు.దేశంలో ఐదు రాష్ట్రాలలో ఉన్న ఎన్నికలను దృష్టిలో బీజేపీ ప్రభుత్వం నిత్యవసర ముడిసరుకుల మీద దృష్టి పెట్టలేదని




లేదంటే ఇప్పటికే దేశ ప్రజలపై భారీగా భారం మోపేదనీ వెంకటరెడ్డి ఆరోపించారు. సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుని భారత దేశ రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న సందర్భంగా ప్రజలకు మరింత చేరువ కావడం కోసం ఏప్రిల్ నెలలో ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్ళే కార్యక్రమానికి శ్రీకారం చుట్టమని రాష్ట్ర వ్యాప్తంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ నీ బలోపేతం చేయడం కోసం పార్టీ సభ్యత్వాన్ని పెంచుకోవాలని,ప్రజా సంఘాలను అన్ని గ్రామాల్లో,మండలాల్లో విస్తరించి మహాసభలు జరుపుకోవాలని శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశములలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బత్తుల బాబు, టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య న్యాలపట్ల రాజు తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్ గురు సుఖ దేవ్ ల వర్ధంతి వేడుకలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

స్వతంత్ర సమరయోధులు షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఈరోజు తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో కరీంనగర్ లోని భగత్ నగర్ వద్ద గల షాహిద్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. లిఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, మరియు సుఖ్ దేవ్ లు తమ ప్రాణాలను భారతదేశం విముక్తి కోసం తృణప్రాయంగా సమర్పించారు.ఎవ్వరికీ తల వంచని వారి శౌర్యం దేశభక్తి నేటి తరాల వారికి స్ఫూర్తినిస్తుంది. 23 ఏళ్ల వయసులో యువకుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించారు భగత్ సింగ్. తోపాటు ఆయన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లను కూడ బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది. ఈ ముగ్గురు స్నేహితులు ఒకేసారి దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. అందుకే భారతదేశ చరిత్రలో మార్చి 23 అనేది మరవలేనిది. మరుపురానిది.భగత్ సింగ్ కాసేపట్లో ఉరికంభం ఎక్కబోతున్నా విషయం తెలిసిన కూడ ముఖంతో కాసింత కూడా భయం ఆందోళన లేకుండా మొక్కవోని ధైర్యంతో ఉరి కొయ్య ముందు నిలుచున్నారు. ముగ్గురు స్నేహితులు. దేశం కోసం తమ ప్రాణాలు అర్పించడానికి ఎప్పుడో సిద్ధమయ్యామని వాళ్లు నినదించారు. వారి సహవాసం నేటి తరం యువతకు ఆదర్శంగా నిలిచింది. వారి బలిదానానికి దాదాపు వందేళ్లయినా ఇప్పటికీ ఆ వీరుల పేర్లు ప్రజలలో నూతన ఉత్తేజాన్ని ఇస్తాయని తెలంగాణ జాగృతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# అక్రమ అరెస్టులతోనే ఉద్యమాన్ని ఆపలేరు

### - బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్న్యూస్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ తోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి లో భాగంగా రాత్రి సమయంల లో బిజెపి కార్యకర్తలు అరెస్టు చేయడం ఉద్యమాన్ని ఆపలేరని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయగా అర్ధరాత్రి సమయాల్లో బిజెపి కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలపురం సర్పంచ్ గొర్రె శేషి కుమార్ గుండ సురేష్ రాయిని శ్రీనివాస్ సదా సదానందం కేంసారపు ప్రభాకర్ వల్లల ప్రవీణ్ తదితరులను అరెస్టు చేశారు.



# ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్న యువకుడుని ఆదుకోవాలి

### దాతల సాయం కోసం తల్లి వేడుకోలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 23**

ఖమ్మంజిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి మహేష్(24) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ముత్తగూడెం వద్ద ఒక్కసారిగా కుక్క రావడంతో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుండి కిందపడి పోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. తల ముందు భాగం కంటిపైన, వెనుక తల పగిలి పోవడంతో మెదడులోకి రక్తం చేరి ప్లాట్ కావడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆ యువకుడుని ఖమ్మం మమత ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇప్పటికే సుమారు లక్ష రూపాయలకు పైగా అప్పులు తీసుకొచ్చి వైద్య సేవలు అందిస్తున్నారు. తండ్రి ఇటీవల మరణించడంతో తల్లి మాత్రమే కుమారుడి బాగోగులు, వైద్య ఖర్చులు అప్పులు తీసుకొచ్చి పెడుతుంది. ప్రమాదం జరిగి మూడు రోజులు కావస్తున్న నేటికీ కూడా యువకుడులో చలనం లేకుండా పోయింది. రోజుకి వేలాది రూపాయలు వైద్య ఖర్చులు అవుతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా ఉండాల్సిన యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆ తల్లి రోధిస్తున్న తీరు వర్ణనాతీతంగా ఉంది. మెరుగైన వైద్యం అందిస్తే యువకుడు కోలుకునే అవకాశం ఉందని డాక్టర్లు తెలియజేశారు. సహృదయం కలిగిన దాతలు, స్నేహితులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆ యువకుడు ప్రాణాలు కాపాడి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ తల్లి వేడుకుంటుంది. సాయం చేయాల్సిన దాతలు 98660 29654, 9908460315 నెంబర్లకు ఫోన్ పే లేదా గూగుల్ పే చేసి ఆదుకోవాలని తల్లి యశోద విజ్ఞప్తి చేస్తోంది.







# మండలంలో అకాలవర్షంతో రైతులకు,ఇటుక వ్యాపారులకు తీవ్ర నష్టం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 23.**


బయ్యారం మండలంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో రాళ్ల వర్షం కురవడంతో వరి, మామిడి,మొక్కజొన్న పంట నేలవాలి తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు.నామాలపాడు,కొత్తపేట పంచాయతీ పరిధిలో చిన్న తరహా ఇటుక బట్టీల కళ్లాలలోని ఇటుక తడిసి ముద్దయినట్లు వాపోయారు.ఈ అకాల వర్షంతో ఇటుక వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# బయ్యారం మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు - తహశీల్దార్ నాగరాజు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 23.**

బయ్యారం మండలంలో వాగులలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తాహశీల్దార్ నాగరాజు తెలిపారు. సోమవారం మండలంలోని సుద్దరేవు, కోయగూడెం గ్రామ పరిసర ప్రాంతాలలో పాకాల,మసి వాగు కలిసే చోట అక్రమ ఇసుక తొలకాలు జరగకుండా జెసిబి సహాయంతో ట్రెంచ్ (కందకాలు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, జిపిఓలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జన హృదయ నేత తుమ్మల ఆశీస్సులతో ప్రజా సేవలో ముందడుగ అల్లే సాయి కిరణ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

ఖమ్మం 48వ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పెరిగిన పిచ్చి మొక్కల వల్ల పాములు వస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ సమస్యను గమనించిన ప్రజలు తమ గోడును వినిపించగా.. రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో, యువనేత తుమ్మల యుగేందర్ ఆదేశాల మేరకు.. 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ వెంటనే స్పందించారు.మున్సిపల్ అధికారుల కోసం వేచి చూడకుండా, ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించి, తన సొంత ఖర్చులతో జెసిబి ని ఏర్పాటు చేసి, యుద్ధ ప్రాతిపదికన క్లీనింగ్ పనులు చేయించారు. ఈ పనులను స్వయంగా పర్యవేక్షించి, డివిజన్ ప్రజల క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న అల్లే సాయికిరణ్ కి స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజా సేవలో.. మీ అల్లే సాయికిరణ్ & టీమ్!



# కరీంనగర్ ఆదర్శ నగర్ లో ఘనంగా ఈద్ మిలాప్

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్మార్చి 23:**

ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణం ఆదర్శనగర్ లో బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు మొహమ్మద్ బషీరుద్దీన్ , మొహమ్మద్ అజారుద్దీన్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తూ, సామరస్యానికి ఈద్ మిలాప్ ఈ ప్రోగ్రాం ద్వారా సందేశాన్ని అందించింది. హిందూ ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం సామరస్యాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం మరియు సామరస్యాన్ని ప్రతిబింబించారు.ఈ సమావేశంలో శాంతి, ఐక్యత మరియు పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు హాజరైన అతిథులందరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. నగర ప్రముఖులు, కార్పొరేటర్లను శాలువాలతో సన్మానించారు.ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహమ్మద్ బషిరోద్దీన్ , మహమ్మద్ అజారుద్దీన్ లు కృతజ్ఞతలు తెలిపారు.




# అసెంబ్లీ ముట్టడికి బీజేపీ పిలుపు - కొండా గోపీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్ .రామచంద్ర రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యువత ప్రజానీకాన్ని మోసం చేసి గద్దె నొక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా, మోసానికి గురి చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మెడలోంచే దిశగా చలో అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడం జరిగింది. ముందస్తు రాత్రి 1 గంటల10 నిమిషాలా ప్రాంతంలో చింతకాని పోలీసు వారు చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, సీనియర్ నాయకులు కోరిపెల్లి శ్రీను లని ఇంటికి వచ్చి అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా భారతీయ జనతా పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగట్టడంలో భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో ఉవ్వెత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగించడం తధ్యం. అదేవిధంగా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారం దిశగా పోరాటాలు చేస్తుంది.




# యస్ సి, యస్ టి, బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 23, పినపాక ప్రతినిధి.**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు ఇలా సాగరం కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై నిరసన తెలుపుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను రాజ్యాధికార పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ ఏమైంది 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్లో కేవలం 3.85% నిధులేనా ఇది బీసీల బడ్జెట్ కాదు అగ్రకులాల దోపిడీ కోసం పెట్టుకున్న బడ్జెట్, బీసీ సబ్ సప్లై ఏది బీసీలకు బడ్జెట్లో 20000 కోట్లు ఎక్కడ ,సంపద సృష్టించేది బీసీలు పెత్తనం అగ్రకులాల దేనా, 10 శాతం లేని అగ్రకులాలు మంత్రుల చేతిలో 51% బడ్జెట్లోలి 60 శాతం ఉన్న బీసీ మంత్రుల చేతుల కేవలం 6% శాతం అగ్రకులాల చేతిలో క్యాపిటల్ బడ్జెట్ల 29 వేల కోట్లు బీసీల చేతిలో 2940 కోట్ల ఇది ఎక్కడ న్యాయం 3,24,234 కోట్ల బడ్జెట్లో 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 12,511 కోట్లేనా తెలంగాణ గడ్డపై బీసీల రాజ్యమే లక్ష్యం అమలు చేసే వరకు విశ్రమించేది లేదు బీసీ సబ్సెట్ ప్లాన్ కి చట్టబద్ధత కల్పించాలి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి మా జనాభా ఎంత మా వాటా ఎంత రూ, 55 వేల కోట్లతో బీసీ సబ్ సప్లై అమలు చేయాల్సిందే బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలకే మొండి చేయి చూపిస్తున్నారా బీసీ సబ్ సప్లై ఏది బీసీలకు బడ్జెట్లో 20000 కోట్లు ఎక్కడ కామారెడ్డి డిక్లరేషన్ హామీలు ఏమైనట్లు రూ 20వేల కోట్లు ఎక్కడ పోయినట్లు. ఈ యొక్క బడ్జెట్ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న వారు జిల్లా ఉపాధ్యక్షులు కోడెబోయిన రవి పటేల్,అశ్వాపురం మండల ఉపాధ్యక్షులు, సిద్ది కొండలరావు, రైతు కూలీ కార్మిక సంఘ మహిళా అధ్యక్షురాలు బయ్యలింగమ్మ, మండల మహిళ అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ, హుస్సేను, అద్దంకి భూషయ్య, దొంతి సర్ప ఉప్పమ్మ, తోడేటి సుభద్ర, గంధం శ్రీ, నాగ సాయి మరియు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాఅల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్మార్చి, 23**

కరీంనగర్ సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిరుమల నగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహిస్తున్న ఇంగ్లీష్ పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**అడిషనల్ కలెక్టర్ తనిఖీ**

హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమర్వాడి), సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

# సేవలు నిరంతరం రాజకీయాలు కాదు

## నిత్యం ప్రజా సేవ చేయడం ముఖ్యం అంటున్న

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ .గుత్తా వెంకటేశ్వర్లు రఘునాథ పాలెం మండలం, చిమ్మపూడి గ్రామంలో గత 8 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ గ్రామంలో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్న...చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ... గుత్తా వెంకటేశ్వర్లు .చిమ్మపూడి గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో స్వర్గస్తులైన.. దేశగాని. లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి దశ దిన కర్మ నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది...ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ మెంబర్లు 1వార్డు మెంబర్ గుత్తా చంద్రకళ 2 వార్డ్ మెంబర్ గుండ్ల ముత్తయ్య 7 వార్డు మెంబర్ దేశాగాని. నర్సయ్య 10 వార్డ్ మెంబర్ దంతాల వెంకటేష్ మరియు గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు .కళింగి. వీరబాబు చిమ్మపూడి గ్రామ పెద్దలు దొంతు సత్యనారాయణ. సూరంశెట్టి ఉపేందర్ సచ్చు వీరబాబు . పాల్గొనడం జరిగ



# మొండికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజా సమస్యలపై ప్రయోగాత్మక నిర్ణయం

- ప్రజాముఖి పేరుతో గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం

10 గంటలనుండి 12 గంటల మధ్య దరఖాస్తుల స్వీకరణ...

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 23, పినపాక ప్రతినిధి.**


అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన పాలకవర్గ సమావేశంలో వినూత్న నిర్ణయం తీసుకోవడం జరిగింది పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా ఇచ్చేందుకు ఈ కార్యక్రమానికి ప్రజాముఖి అని పేరు నామకరణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మద్రి సంధ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలను గ్రామపంచాయతీలో తిరుగుతూ తాను పరిశీలిస్తానని ఒకవేళ నా దృష్టికి రాని సమస్యలు ఏవైనా ఉంటే గ్రామ ప్రజలు నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ప్రతి సోమవారం జరిగే ప్రజాముఖి కార్యక్రమంలో తమ దరఖాస్తులు ఇవ్వాలని ఈ సదా అవకాశాన్ని వినియోగించుకుని తమ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు.



# 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 23**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.పరీక్షా కేంద్రంలో తాగునీరు,విద్యుత్,ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు.పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలి ఎమ్మార్పీఎస్ డిమాండ్

సాగు భూముల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రజా ఆరోగ్యానికి ప్రమాదకరం

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు

ప్రభుత్వం దిగిరాకుంటే జిల్లా వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరిక

**హుజురాబాద్ మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం తలపెట్టిన వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్తు) ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వరంగల్, కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట వంటి బల్దియాల నుండి సేకరించిన చెత్తను సిర్సపల్లి ప్రాంతానికి తరలించడం వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 25 ఎకరాల సాగుకు పనికివచ్చే భూమిలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయం దెబ్బతినడమే కాకుండా, భూగర్భ జలాలు విషతుల్యం అవుతాయని వారు పేర్కొన్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకరమైన ప్రాజెక్టులను చేపట్టడం వెనుక అధికార పార్టీ కుట్ర దాగి ఉందని నాయకులు విమర్శించారు. జన సంచారం తక్కువగా ఉన్న చోట చేపట్టాల్సిన ప్రాజెక్టును ప్రజల ఆవాసాల మధ్యకు తీసుకురావడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని మండిపడ్డారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే ప్రజలను సమీకరించి జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కలకోటి కిషన్ రావు, ఎంఈఫ్ నాయకులు డాక్టర్ తడికమళ్ళ శేఖర్, కలవల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, కార్యదర్శి రొంటాల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడి సమాజానికి ప్రమాదం

- జర్నలిస్టులపై దాడికి పాల్పడినవారిని రిమాండ్ చెయ్యాలి
- చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎం.జే.ఎఫ్ నాయకులు
- రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసుల జాప్యం
- జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి
- ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి.

**నేషనలిస్ట్ వాయిస్‌చేవెళ్ల మార్చి 23**

షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఎంజేఎఫ్ ( మాదిగ జర్నలిస్ట్ ఫోరం ) చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి జర్నలిస్టులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, వాస్తవాలను వెలుగులోకి తెచ్చే కలం సైనికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇదే కోణంలో షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 20 రోజులు కావస్తున్న నిందితులను రిమాండ్ చెయ్యకుండా రాజకీయనాయకులకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. అధికారులు కేసు పురోగతిలో కాలయాపన చేస్తుండటంతో నిందితులు సాక్షులను, ఆధారలను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండ విధినిర్వహణలో ఎన్నో



కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది. కానీ అదేస్థాయిలో వారు ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిగ్గు తేల్చే నిజాలను ప్రజల ముందుంచుతారు. అలాంటి జర్నలిస్టులపై బెదిరింపులు, నిర్బంధాలు, దాడులు, అపహరణ, హత్యలు లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని, ఇలాంటి దాడులను ప్రతి ఒక జర్నలిస్టు ఖండించి, మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో. కన్వీనర్ నర్సాని రమేష్, జర్నలిస్టులు నరేందర్, అమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డైరెక్టర్ కుమారుడి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 23**

ఎదులాపురం మున్సిపాలిటీ, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ కుమారుడు కర్లపూడి కార్తీకేయను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డ్ గుర్రాలపాడు కి చెందిన కర్లపూడి భద్రకాళి తనయుడు కార్తీకేయ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విజయవాడలోని ఓ కాలేజీలో అగ్రీకల్చర్ బీఎస్సీ 4వ సంవత్సరం చదువుతున్నాడు. కాలేజీ ముగిసిన తరువాత సాయంత్రం హాస్టల్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎదురుగా మరో ద్విచక్ర వాహనం డీకొట్టింది. దీంతో కార్తీకేయ గాయాలయ్యాయి. విజయవాడ లోనీ ఓ ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సోమవారం వారి ఇంటికి.వెళ్లి.పరామర్శించారుపూర్తిగా ఆరోగ్యం కొలుకునేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో కౌన్సెలర్ బొర్రా మహేష్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వర్లు,కొట్టం రంజిత్ రెడ్డి, కళ్ళెం శేష్ రెడ్డి, గుర్రం రాకేష్, ఉపేందర్ రెడ్డి, నాగరాజు, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు



# 172 మంది నాయకులకు నియామక పత్రాలు యువతతో పార్టీ బలోపేతానికి పిలుపు - మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్23**

ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునేత్ర పవార్, రాజ్యసభ సభ్యులు పార్థ్ పవార్, అలాగే ఎన్వైసీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లోని నాయకులకు మొత్తం 172 మంది మండల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మరియు అసెంబ్లీ ఇన్‌చార్జిలకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరు జిల్లాల నుంచి సుమారు 56 మండలాల అధ్యక్షులు మరియు 15 అసెంబ్లీ ప్రాంతాల ఇన్‌చార్జిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాల్లో కూడా ఎన్సీపీ ఎన్వైసీ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.యువతను ముందుకు తీసుకువచ్చి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పార్టీ పనిచేయాలని సూచించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పార్టీతో కలిసి కష్టపడి పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాల కార్యకర్తలను గుర్తించి, వారికి ప్రాధాన్యం కల్పిస్తూ ఈ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్, రాజులపాటి ఐలయ్య, పొణకా రామదాసు, ఓరుగంటి రమేష్, సూరే సీతారాములు, కిన్నెర రామకృష్ణ, ఈసం నాగలక్ష్మి, కుంజ నాగేంద్రబాబు, కుదురుపాక నిర్మల, బానోత్ జ్యోతి, కొండగొర్ల రమాదేవి, కోరం పద్మ, పుట్టబంతి హరిబాబు, ఈదుల రవి, బానోత్ శ్రీను నాయక్, మచ్చ గిరి, కొట్టే కృష్ణ, కామేపల్లి సురేష్ నాయక్, బిర్రు సామేలు, పూనెం సూరయ్య, సయ్యద్ ఖమ్రుద్దీన్, ఖాద్రి నాగమణి, జబ్బకృష్ణ, భూక్య రవి తదితర మండలాల నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వై సి






# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 23, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సోమవారం అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ సందర్శించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో తహసిల్దార్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్ర సూపర్డెంట్ రామారావు, జిపిఓ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు...




# మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిసి రోడ్డు నిర్మాణం

**సుల్తానాబాద్ మార్చి-23**

**నేషనలిస్ట్ వాయిస్**

మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిసి రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు మంచరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అందించిన ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని, గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులతో పాటు పలువురు పాల్గొన్నారు..





# చలో అసెంబ్లీ‘ కి తరలి వెళుతున్న బిజెపి నేతల అరెస్ట్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ‘చలో అసెంబ్లీ ‘కి పిలుపునిచ్చిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా నేతలు తరలి వెళుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తుగా కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో చలో అసెంబ్లీ ప్రోగ్రామ్ను శాంతియుతంగా చేపట్టడానికి బిజెపి నేతలు బయలుదేరితే పోలీసులు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ నాయకులు కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను, ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను నెరవేరలేదని మండిపడ్డారు. బడ్జెట్లో విద్య, వైద్య రంగాలకు నామమాత్రంగానే నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అరాచక, కమిషన్ల పాలన కొనసాగిస్తుందని ఆయన ఈ సందర్భంగా త్రీవ వ్యాఖ్యలు చేశారు. బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాసు ను పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.



# శితిలవస్థలో హనుమాన్ ఆలయం

## దాతలు ఆదుకోవాలని భక్తుల ఆవేదన

**దండేపల్లి మార్చ్-23(నేషనలిస్ట్ వాయిస్)**


దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం శితిలావస్థకు చేరిందని భక్తులు ఆవేదన చెందుతున్నారు ఎన్నో ఎంల్ల నాటి ఆలయం పై భాగం గోడ పగుళ్ళు ఏర్పడుతున్నవి ఆలయ ప్రాంగణంలో కూడా పగుళ్ళు వచ్చాయి నూతన ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని భక్తులు కోరుతున్నారు



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు/ మర్రిగూడ మండలం మార్చి 23**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామపంచాయతీకి చెందిన గంట పాపయ్య అనారోగ్య సమస్యతో ఆదివారం మృతి చెందాడు.మృతుని కుటుంబ సభ్యులకు కొట్టాల గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం సోమవారం అందజేయడం జరిగింది.కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట మల్లేష్,ఇందుర్తి మాజీ సర్పంచ్ రవి,కల్లెట్ల మారయ్య,గంట ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకులు ముందస్తు అరెస్టులు

**సుల్తానాబాద్ మార్చి-23 నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సుల్తానాబాద్ మండల బీజేపీ నాయకులను తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ముందస్తు అరెస్ట్ చేసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, కందునూరి కుమార్, ఎల్లేంకి రాజన్న, వేగోళం సదయ్య గౌడ్, తుమ్మ రాజ్ కుమార్, చిట్టావేన సదయ్య తదితరులు ఉన్నారు...



# 75 లక్షలతో ఆధునిక కూరగాయల మార్కెట్ నిర్మాణం

మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్

ఎంపీడీవో కార్యాలయ సమీపంలో స్థల పరిశీలన చేసిన

అధికారులు, ప్రజా ప్రతినిధులు

అక్కడి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి

స్థల సేకరణకు నిర్ణయం

అభివృద్ధికి బాటలు వేస్తూనే పేదలకు నీడ కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం

**కమలాపూర్, మార్చి 23:నేషనలిస్ట్ వాయిస్**

కమలాపూర్ మండల కేంద్రంలో సుమారు 75 లక్షల రూపాయల వ్యవసాయ మార్కెట్ నిధులతో నిర్మించ తలపెట్టిన ఆధునిక కూరగాయల మార్కెట్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. సోమవారం నాడు మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు మరియు సర్పంచ్ పబ్బు సతీష్ గార్లు కలిసి మార్కెట్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఈ కూరగాయల మార్కెట్‌ను నిర్మించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే, సదరు ప్రభుత్వ స్థలంలో ప్రస్తుతం అనాధికారికంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద కుటుంబాల పరిస్థితిని చైర్మన్ ఝాన్సీరాణి మానవీయ కోణంలో పరిశీలించారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా, అదే సమయంలో అక్కడ నివసిస్తున్న పేదలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించి, ఆ స్థలాన్ని ఖాళీ చేయించాలని నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు, నిరుపేదలకు పక్కా గృహాలు అందించి నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కూడా వారు స్వయంగా పరిశీలించి, నాణ్యతతో పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, గట్టు శ్రీధర్, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, మిల్కూరు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, వార్డు మెంబర్లు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు



# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి, బుర్ర మహేష్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు శ్రీవారి నగర్ కాలనీ నందు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిధుల నుండి సుమారు 8.60 లక్షలు నిధులతో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ 7 వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ అనంతరం ఎదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు శ్రీవారి నగర్ బాధ్యులు ఎర్రమళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో దయాకర్ రెడ్డి మహేష్ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీవారి నగర్ లో ఉన్న లోవోల్టేజీ సమస్య పరిష్కారం కై తక్షణమే స్పందించి నూతనంగా మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల శ్రీవారు నగర్ లో నీ అన్ని కుటుంబాలకు విద్యుత్ లో ఓల్టేజీ స్టేజి సమస్య నేటి నుంచి తీరుతుందని అన్నారు కాలనీలో ఉన్న రోడ్లను సిసి రోడ్లుగా త్వరలోనే మారుస్తామని రోడ్లు వేయిస్తామని అసంపూర్తిగా వదిలేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ లను మిగతా బజార్లకు ఏర్పాటుచేసి నీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు కాలనీలో నిరుపేదలైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను మంత్రి ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు కాలనీవాసులు అడిగిన వాకింగ్ ట్రాక్ను ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు గతంలో ఈ కాలనీలో సుమారు 30 లక్షలతో సిసి రోడ్లు వేయించామని వరంగల్ ఎక్స్ రోడ్ నుండి గుర్రాలపాడు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును వేయించామని అన్నారు కాలనీవాసులందరూ ఐక్యంగా ఉండి సమిష్టిగా ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను పొందాలని సూచించారు అనంతరం నూతనంగా గెలిచిన వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ ని దయాకర్ రెడ్డి గారిని కాలనీవాసులందరూ కలిసి ఘనంగా శాలబాలతో సత్కరించి సన్మానించి మెమెంటోళ్లను బహుకరించారు ఈ కార్యక్రమంలో ఎర్రమళ్ళ శ్రీనివాసరావు తుమ్మల శివరామకృష్ణ ప్రసాద్ ధనరాజ్ ఉండేటి కృష్ణ శ్రీనివాస నాయుడు కొండా రవికృష్ణ మహమ్మద్ అలీ అన్సారి తుడుం వెంకన్న మహబూబ్ జానీ కుంచం శ్రీనివాస బాబు ఊసకోయల శ్రీనివాసరావు ఎం వినోద్ భానుమూర్తి సంతోష్ కోన పరుశురాం వేణుగోపాల చారి జె వి వి ప్రసాద్ రావు ఆనందచారి సూరిబాబు కే కృష్ణ క్రాంతి కుమార్ రామకృష్ణ బుచ్చిరెడ్డి తిరుపతిరావు దయానంద్ మాధవరావు షాజిద్దీన్ రచ్చ రమాదేవి వి జ్యోతి భూలక్ష్మి కవిత వరలక్ష్మి ఉమా సీతమ్మ జ్యోతి హిమబిందు వాణి





మయూరి అరుణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటులో పల్లె దవాఖాన

- గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం. - ఎన్ హెచ్ ఎం నిధులు

రూ.20 లక్షలతో పల్లె దవాఖాన భవనానికి భూమి పూజ

**ఇబ్రహీంపట్నం, 23 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డిజిల్లా, ప్రజల అందరికి వైద్యం అందుబాటులో ఉండటానికి పల్లె దవాఖాన అవసరామని రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జిల్లా మెడికల్ హెల్త్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం నిధులనుండి రూ. 20 లక్షల రూపాయలతో పల్లె దవాఖాన కు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలందరికి వైద్యం అందుబాటులో ఉండటానికి పల్లె దవాఖాన లు అవసరమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రథమ చికిత్స కోసం పల్లె దవాఖాన ఆసుపత్రిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోదల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు రావుల ప్రవీణ్ కుమార్, కంటే హారిక లింగం, అచ్చన శ్రీకాంత్, డొంకని మహేందర్ గౌడ్, అచ్చన మణెమ్మ బీరప్ప, సార్ల అంజయ్య, బుయ్య రాధిక సుధాకర్ గౌడ్, పాశం నర్సింహా గౌడ్, జిల్కపెల్లి అంజలి సందీప్ రెడ్డి, ఏర్పుల అర్జున్, మొలుగు అనిత సంజీవ, చిన్నెల్లి శిరీష లింగం, దొండ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు మైలారం యాదయ్య, పలపు రఘు, తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్

పశు సంపదను కాపాడుకోవడం రైతుల బాధ్యత

రైతులకు ఉచితంగా మందుల పంపిణీ

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**కమలాపూర్, మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్**

రైతుల ఆర్థిక అభివృద్ధిలో పశు సంపద కీలక పాత్ర పోషిస్తుందని, మూగజీవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ అన్నారు. సోమవారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఝాన్సీరాణి మాట్లాడుతూ.. వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని తెలిపారు. పశువులకు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పశు వైద్యులను సంప్రదించి చికిత్స చేయించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పశువులకు అవసరమైన మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ సర్పంచ్ బండి వనజా కళాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య పాల్గొన్నారు. వీరితో పాటు పశు వైద్యాధికారులు, సిబ్బంది, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు తమ పశువులతో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.



# మార్చి 24న కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శనలను జయప్రదం చేద్దాం

ఈరోజు (23/3/2026) టిపిటిఎఫ్ నరసింహులపేట మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. విష్ణువర్ధన్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .వారు మాట్లాడుతూ ఈనెల 24 /3/2026న మధ్యాహ్నం 01-00 ల కు టీపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. కావునా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలి పిఆర్సి ఫిట్మెంట్ వెంటనే ప్రకటించాలి రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలు విడుదల చేయాలి. జూూ విధానాన్ని రద్దు చేయాలి .2003 డీఎస్సీ టీచర్లకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి. టీచర్ల పెండింగ్ బిల్లులు ఋూ లు విడుదల చేయాలి. కేజీబీవీ మోడల్ స్కూల్ ఆశ్రమ పాఠశాలలోని టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలి అనే డిమాండ్లతో ఈ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు




# నాలుగవ వార్డులో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్

**సుల్తానాబాద్ మార్చి-23 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి తొంభై తొమ్మిది రోజుల ప్రణాళికలో భాగంగా యాక్షన్ ప్లాన్ నాలుగవ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. పట్టణ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్ లు, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత కుమార్, చింతల రాజు, గరిగే శోభారాణి శ్రీనివాస్, టికే ప్రభాకర్, ఉట్ల వరప్రదీప్ గాదాసు మంజుల రవీందర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





# డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి ఐక్య పోరాట సమితి నిరసన

**బీసీ జేఏసీ సంపూర్ణ మద్దతు.. 20 గ్రామాల ప్రజల ఆరోగ్యానికి ముప్పు**

**పార్టీలకతీతంగా పోరాడాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి**

**ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**హుజురాబాద్, మార్చి 23. నేషనలిస్ట్ వాయిస్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ శివారులో తలపెట్టిన వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిర్సపల్లి గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు నాయకత్వంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనకు హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు తరలివచ్చి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మరియు అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ.. సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ నిర్మిస్తే కేవలం ఆ గ్రామమే కాకుండా హుజురాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న దాదాపు 20 గ్రామాల వాతావరణం కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వేల టన్నుల చెత్తను ఇక్కడకు చేర్చడం వల్ల భూగర్భ జలాలు విషతుల్యం అవుతాయని, గాలి కలుషితమై ప్రజలు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడతారని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ప్రాజెక్ట్ వల్ల కలిగే నష్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఐక్య పోరాట సమితి చేపట్టే ప్రతి పోరాటానికి బీసీ జేఏసీ వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్



ఎడవెల్లి కొండాల్ రెడ్డి, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, గుడిపాటి జయపాల్ రెడ్డి, హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ ఖలీద్ హుస్సేన్ పాల్గొన్నారు. ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, తడికమల్ల శేఖర్, ఆడెపు సురేందర్, కళ్లెపు రాఘవరావు, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, జనగాం రాజు, బీసీ జేఏసీ నాయకులు ఇప్పకాయల సాగర్, చిలుకమారి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, బెల్లి రాజయ్య, ఆకుల సదానందం, మార్త రవి, మాడుగుల ఓదెలు, మంచి కట్ల విజయ్, జూపాక నర్సింహ చారి, గోస్కుల మధుకర్ తదితరులతో పాటు సిర్సపల్లి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.

# ఆచార్య లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడు, మానవతావాది: కేయూ వీసీ ప్రతాపరెడ్డి

**కేయూ ఇంజనీరింగ్ కళాశాలకు లింగమూర్తి పేరు పెట్టాలని ఏకగ్రీవ తీర్మానం**

**పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా 'ఆచార్య లింగమూర్తి యాది సభ'**

**వచ్చే నెల మొదటి వారంలో వర్సిటీ అధికారికంగా సంస్మరణ సభ**

**హన్మకొండ మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్**

కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో మాజీ వీసీ ప్రొఫెసర్ లింగమూర్తి పాత్ర చిరస్మరణీయమని, ఆయన గొప్ప పాలనా దక్షుడని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి కొనియాడారు. ఇటీవల అకాల మరణం చెందిన ఆచార్య లింగమూర్తి సంస్మరణార్థం పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన కేయూ జర్నలిజం విభాగంలో 'ఆచార్య లింగమూర్తి యాది సభ'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ ప్రతాపరెడ్డి, లింగమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. వర్సిటీలో ప్రస్తుతం ఉన్న పర్మినెంట్ ఉద్యోగుల్లో 50 శాతం మంది లింగమూర్తి హయాంలో నియమితులైన వారేనని, ఇది ఆయన పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఒత్తిళ్లను అధిగమించి సుదీర్ఘకాలం వీసీగా సేవలు అందించడం సామాన్యం కాదన్నారు. ఆయన సేవలను స్మరించు కుంటూ వచ్చే నెల మొదటి వారంలో యూనివర్సిటీ అధికారికంగా సంస్మరణ సభ నిర్వహిస్తుందని ప్రకటించారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ.. పదవిలో ఉన్నప్పుడు ఆస్తులు పెంచుకోకుండా, హంగు ఆర్భాటాలకు పోకుండా నిరాడంబరంగా జీవించిన గొప్ప వ్యక్తి లింగమూర్తి అని శ్లాఘించారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఇక్బాల్ అలీ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఎంఫిల్ టాపర్‌గా నిలిచిన లింగమూర్తి



విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ.. లింగమూర్తి తనకు తండ్రి లాంటి వారని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని భావోద్వేగానికి లోనయ్యారు.

**ముఖ్య తీర్మానం:**

ఈ యాది సభలో ఆచార్య లింగమూర్తి విశ్వవిద్యాలయానికి చేసిన సేవలకు గుర్తింపుగా, కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు 'ఆచార్య లింగమూర్తి ఇంజనీరింగ్ కళాశాల'గా పేరు పెట్టాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య ఏం. సారంగపాణి, ప్రొఫెసర్లు తౌటం శ్రీనివాస్, ఐలయ్య, బిక్షాలు, స్వర్ణలత, పాలకమండలి సభ్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ చిర్రరాజు, పూలే ఆశయ సాధన సమితి నాయకులు డాక్టర్ చందా మల్లయ్య, మెరుగు బాబు యాదవ్, డాక్టర్ తాడూరు శాస్త్రి, వల్లాల తిరుపతి మరియు ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నివాళు లర్పించారు.

# భూవివాదాల్లో పోలీసు జోక్యం పరిమితం!!

**కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి జిల్లా ఎస్పీ:!!**

**సునిత రెడ్డి, ఐపీఎస్!!,**

**న్యాయం, పారదర్శకత లక్ష్యంగా ప్రజావాణి నిర్వహణ!!**

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి మార్చి సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ లిసునిత రెడ్డి ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు సివిల్ స్వభావం కలిగినవిగా ఉండడంతో, వాటిని కోర్టుల ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవడం చాలా ముఖ్యం భూవివాదాలు వంటి అంశాలు పోలీసు పరిధికి మించినవి. అలాంటి సమస్యల కోసం కోర్టును ఆశ్రయించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది. ఎవరైనా మోసపూరిత చర్యలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలి. ప్రజల భద్రత, న్యాయం మా ప్రధాన కర్తవ్యమని ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, న్యాయం లక్ష్యంగా పోలీసుశాఖ ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదుల్లో 04 – భార్యభర్తల పిర్యాదులు 07 – భూతగాదాల ఫిర్యాదులు01 – పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.



# బడ్జెట్ లో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రజా ప్రభుత్వం

**- ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి**

**నేషనలిస్ట్ వాయిస్‌రుద్రంగి మార్చి 23**



రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేసిందని రైతు పక్షపాతి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో తెలంగాణలో రైతులకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రైతులకు రాష్ట్ర 2026–27వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 23,179 కోట్లు కేటాయించడం హర్షనీయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ తో పాటు రైతు భరోసా రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను భారతదేశంలో ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమని అన్నారు. నిన్నటి రోజున సిద్దిపేట జిల్లా నర్మెట లో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి, వ్యవసాయంలో లాభసాటి పంటలైన ఫామ్ ఆయిల్ వివిధ వాణిజ్య పంటలను వేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని సాగునీరు అందించే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతులకు అండగా నియోజకవర్గంలోని అనేక చెరువులు నింపడం కోసం ఎల్లంపల్లి నుండి నీటిని తీసుకురావడమే కాకుండా గత ప్రభుత్వం అరుద్ధాంతరంగా ఆపివేసిన కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందని రాబోయే కాలంలో రైతులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి విక్రమార్క,ఈ ప్రాంత ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ లకు రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన

**ఇద్దరికి జరిమానా, చెల్లించనందుకు ఇద్దరు నిందితులకు ఒకరికి 03 రోజుల సామాజిక సేవ, మరొకరికి 06రోజుల సామాజిక సేవ శిక్ష**

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 23,**

కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి పోలీసులకు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు కోర్టు వినూత్న శిక్ష ఖరారు చేసింది. నిబంధనల అతిక్రమణకు గానూ విధించిన జరిమానా చెల్లించడంలో విఫలమైనందుకు, సదరు వ్యక్తుల ఇద్దరికీ, ఒకరికి 03 రోజుల సామాజిక సేవ, మరొకరికి 06 రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణలో సామాజిక సేవ చేయాలని కోర్టు ఆదేశించింది.కేసు వివరాలు: రాజస్థాన్ కు చెందిన, కరీంనగర్ లో నివాసముంటూ, హోటల్ లో పనిచేస్తున్న చెందిన తేజ్ సింగ్ (35) ను, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో సోమవారం కరీంనగర్ గౌరవనీయ ×× స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్, శ్రీమతి డాక్టర్ ఈదుల లక్ష్మీ గారు విచారించారు. విచారణ అనంతరం నిందితుడికి రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అయితే, నిందితుడు జరిమానా మొత్తాన్ని చెల్లించలేకపోయాడు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు, నిందితుడు మార్చి 23 నుండి మార్చి 27 వరకు (3 రోజుల పాటు) మరియు తిమ్మాపూర్ కు చెందిన బోనాల సాయికృష్ణను కూడా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో విచారించి 5000 జరిమానాతో పాటు, 06 రోజుల పాటు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సామాజిక సేవ (రాశీఎఱఖుశ్రీ రావతీజఱఎవ) చేయాల్సి ఉంటుంది. సంబంధిత పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఈ శిక్షను అనుభవించేందుకు నిందితలు అంగీకరించి హాజరయ్యారు.

**పోలీస్ కమీషనర్ హెచ్చరిక:**

"ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసమే రూపొందించబడ్డాయి. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, జరిమానాలు లేదా కోర్టు ద్వారా ఇటువంటి కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని" కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఈ సందర్భంగా ప్రజలను హెచ్చరించారు.



# విరహ నూతన స్కూల్ ను ప్రారంభించిన ప్రిన్సిపల్ : మౌనిక

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్:**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం, అమీన్ పూర్ కిష్టారెడ్డిపేట్ లో విహా స్కూల్ నూతన క్యాంపస్‌ను ఎమ్మార్వో వెంకటేశం, ప్రిన్సిపల్ మౌనిక, కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మౌనిక మాట్లాడుతూ విహా నూతన క్యాంపస్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. నూతన క్యాంపస్‌కు తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభిస్తోందని, అడ్మిషన్లు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. విహా స్కూల్ కేవలం పాఠాలకే పరిమితం కాకుండా, పిల్లల సమగ్ర వికాసం కోసం క్రిసాలిస్ అనే ప్రత్యేక కరికులాన్ని అమలు చేస్తోంది. ఇది పిల్లల్లో విశ్లేషణాత్మక ఆలోచనలు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు లైఫ్ స్కిల్స్‌ను పెంపొందిస్తుంది. ప్రస్తుత సమాజ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ స్కిల్స్ కరాటే వంటివి నేర్పిస్తున్నట్లు తెలిపారు. సాంకేతికతను కేవలం వినోదం కోసమే కాకుండా, విద్యాపరంగా మరియు భవిష్యత్తు అవసరాల కోసం ఎలా సానుకూలంగా ఉపయోగించాలో పిల్లలకు నేర్పిస్తున్నామని ఆమె వివరించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిస్తామని తాము ఇచ్చే ప్రతి హామీని నెరవేరుస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# బిజెపి నాయకులను అరెస్టు చేయడం సరికాదు

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**


బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వనపర్తి జిల్లా గద్వాల జిల్లా నుండి పక్క ప్రణాళికతో అసెంబ్లీ ముట్టడికి అసెంబ్లీ సమీపానికి చేరుకున్న వనపర్తి, గద్వాల జిల్లా నాయకులను అరెస్టు చేసి ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న వారిలో మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రెడ్డి జోగులాంబ గద్వాల మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దిరాజు వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షులు అరవింద్ వనపర్తి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు అంజి యాదవ్ వనపర్తి జిల్లా ఐటీ సెల్ ఇంచార్జి ఆగపోగు చాణిక్య ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, వరుణ్ కుమార్ పట్టణ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నూతన కమిటీ ఎన్నిక గ్రామ శాఖ అధ్యక్షునిగా మల్లేష్ యాదవ్

**వెల్గటూర్ మార్చి23 (నేషనలిస్ట్ వాయిస్)**


జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో నూతన కమిటీల ఎన్నిక మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మొక్కట్రావ్ పేట గ్రామ శాఖ అధ్యక్షునిగా యాగండ్ల మల్లేష్ ని ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వెల్గటూర్ మండల అధ్యక్షులు చల్లూరి రామచందర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మూగల సత్యం,కొప్పుల సురేష్,బాలసాని సత్యం,రంగు తిరుపతి గౌడ్, కోటి,యాగండ్ల తిరుపతి, బుద్దె మల్లేష్,కొప్పుల రత్నం,కొప్పుల బాపు,మల్యాల అంజి,బండారి బొందయ్య, కొప్పుల ఏలియా,కొప్పుల విజయ్,మల్యాల భీమయ్య, బోరే భీమయ్య,రాజనాల సురేష్,మేకల రాజేశ్వరి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హ్యాపీ ఫ్యామిలీ పేస్ట్

**నేషనలిస్ట్ వాయిస్బ్యూరో విజయ్ పాటిల్ కోరుట్ల న్యూస్ (మార్చ్ 23):**

కోరుట్ల పట్టణంలోని సాయిరాంపురం కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ ఫ్యామిలీ పేస్ట్ మరియు హ్యాపీ క్లబ్ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి యొక్క గొప్పతనాన్ని తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల అకాడమీ షెడ్యూల్ ను మరియు విద్యార్థి యొక్క అభివృద్ధి పై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు భాగస్వామ్యం గురించి తల్లిదండ్రులకు వివరించారు పాఠశాల ప్రిన్సిపల్ రేణుక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులోనే కాకుండా పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం ఈ కార్యక్రమంలో నేర్చుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ శ్రీధర్ ,ఎజిఎం రాజు, అకాడమీ కోఆర్డినేటర్ ప్రవీణ్ ,అకాడమిక్ డీన్ రాజశేఖర్, సి బ్యాచ్ ఇంచార్జ్ అనిల్ ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# త్రివేణి లో ఘనంగా మార్టిర్స్ డే

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

త్రివేణి పాఠశాలలో మార్టీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో అత్యంత సాహసోపేతమైన విప్లవ వీరులుగా పేరొందిన భగత్ సింగ్, సుఖదేవ్,శివరాం రాజ్ గురులని ఉరి తీసిన దినంగా ఈ రోజున వారిని, వారి త్యాగాలని స్మరించుకుని, వారి చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. వీరు బ్రిటిష్ పాలనకి వ్యతిరేకంగా "విప్లవం వర్ధిల్లాలి" అనే నినాదంతో యువతలో మరియు సమాజంలో స్వాతంత్ర కాంక్షను రగిలించారు అని వారి యొక్క దేశభక్తిని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ లాహోర్ కుట్ర కేసులో మరియు అసెంబ్లీలో దాడికి నిరసనగా ఈ ముగ్గురిని మార్చి 23 1931 న లాహోర్ జైల్లో ఉరి తీయడం జరిగింది. ఈ అమరవీరుల త్యాగాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకుంటూ వారి యొక్క దేశభక్తిని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# జిల్లాలో ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ అధికారి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలి!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**



జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్ లతో పాటు అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాలయాల్లో ఆహార నియమాలను సేకరించి నివేదిక ఇవ్వాలి గృహవసరాల ఎల్.పి.జి. సిలిండర్లకు జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేవు .. ప్రజలు అనవసరంగా భయాందోళనలకు గురికావద్దు – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్ లతో పాటు అన్ని విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యత పై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, తరచుగా ఆహార నమునాలను సేకరించి నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్ ను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లాలో ఆహార పదార్థాల నాణ్యత, సిలిండర్ల సరఫరా పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రానున్న వర్షాకాలం సీజన్లో విద్యార్థులు, ప్రజలు రోగాల బారిన పడకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, పాఠశాలల్లో ఆహార నిల్వలు, వండిన ఆహార పదార్థాలు నమూనాలను ఎప్పటికప్పుడు సేకరించి ల్యాబ్ కు పంపించి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్ లు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నమూనాలు తరచుగా సేకరించి నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలని సూచించారు. ఆహార లిపదార్థాలు సిద్ధం చేసే అన్ని అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ హాస్టళు ,, హోటళ్లు, రెస్టారెంట్ లు పాస్ యో లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. దీనికొరకు పోస్కోస్ వెబ్సైట్ కి లాగిన్ అయి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు. సిలిండర్ గ్యాస్ ల పై సమీక్ష నిర్వహిస్తూ పశ్చిమాసియాలో జరుగుచున్న యుద్ధాల వల్ల క్రూడ్ ఆయిల్, గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఉన్నప్పటికి ప్రభుత్వ ముందస్తు చొరవ వల్ల గృహావసరాలకు వాడే సిలిండర్ గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్య లేదని, కేవలం వాణిజ్య సిలిండర్ల సరఫరాలో కొంత కోత ఉన్నట్లు తెలిపారు. గృహావసరాలకు ఒకసారి సిలిండర్ తీసుకున్నాక పట్టణ ప్రాంతంలో అయితే 25 రోజులు, గ్రామీణ ప్రాంతంలో అయితే 45 రోజుల తర్వాత తిరిగి బుక్ చేసుకోవచ్చని, ప్రజలు అనవసర ఆందోళనతో ఒక్కసారిగా అవసరం లేకున్న బుక్ చేసుకుంటూ ఇబ్బందులు పడవద్దని తెలియజేశారు. అన్ని విద్యాలయాలు, హాస్టళ్లు, కేజీబీవీలు, ఆసుపత్రులకు గ్యాస్ సిలిండర్ సమస్యలు లేకుండా సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సి ఈ ఓ యాదయ్య, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో దళితులను మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 23, పినపాక ప్రతినిధి.**

తెలంగాణలోని రాష్ట్ర బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుడికొండ రామకృష్ణ మండిపడ్డారు బయ్యారం క్రాస్ రోడ్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశమైన ఎస్సీ నాయకులందరూ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కూడా దళితులకు మొండి చేయి చూపించిందని ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం దళితులకు వారి యొక్క ఆర్థిక స్థితి గతిని మార్చుడం కొరకు ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు పథకానికి 12 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి ఇప్పుడు మాట తప్పుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల కు ఒరిగింది ఏమీ లేదని, ఎస్సీ హాస్టల్స్ లో సరైన సౌకర్యాలు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని కాలేజీలలో ఫీజు రీయింబర్స్మెంట్ చేయక దళిత బిడ్డల తల్లిదండ్రులు ఎన్నో అవస్థలు పడి ఫీజులు కట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది అని పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్చి రెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రవికుమార్, సోషల్ మీడియా చీకటి రఘు, ఎస్సీ సెల్ నాయకులు మేడిపల్లి వీర్రాజు, తెలి మున్, పూస రామ్మోహన్, సాంబ మల్లారం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కోడి రెక్కల రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు గద్దెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డుదారుల గృహజ్యోతి దరఖాస్తులను తిరిగి స్వీకరించి తక్షణమే ఉచిత విద్యుత్ వర్తింపజేయాలని కోరుతూ

## - అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కీ వినతిపత్రం అందజేసిన మణుగూరు మాజీ జెడ్పీటీసీ, పాల్వంచ దుర్గ

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 23, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని కొత్త రేషన్ కార్డు దారుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు ఉన్నప్పటికీ చాలామంది లబ్ధిదారులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం వర్తించడం లేదు పాత దరఖాస్తులను సాంకేతిక కారణాలవల్ల లేదా డేటా అప్డేట్ కాకపోవడం వల్ల పెండింగ్లో ఉన్నాయని క్షేత్రస్థాయిలో తెలుస్తుంది దీనివల్ల నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. కావున ఈ సమస్యలను పరిష్కారానికి గాను ఈ కింద చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను. 1. గతంలో దరఖాస్తు చేస్తే ఆమోదం పొందిన వారి నుండి కొత్త రేషన్ కార్డులు ఆత్రంగా తాజాగా దరఖాస్తులు ఎంపీడీవో మరియు మున్సిపల్ కార్యాలయంలో స్వీకరించేలా ఆదేశాలు ఇవ్వాలి. 2. కొత్తగా వివాహమైన వారు మరియు కొత్త కార్డుదారులు ఇబ్బంది పడకుండా త్వరితగతిన దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాటు చేయాలి. 3. దరఖాస్తు చేసుకున్న వెంటనే విద్యుత్ శాఖ డేటా బేస్ లో వారి వివరాలు అప్డేట్ అయ్యేలా చూడాలి. సానుకూలంగా స్పందించి తగిన ఉత్తరాలు జారీ చేయాలని కోరుతున్నారు.



# ప్రచార మాధ్యమం లోనే ప్రచారం జిల్లా కలెక్టర్ నుండి జిల్లా ప్రధాన కార్యాలయం నుండి గాని ఎటువంటి ఉత్తర్వులు జారీ చెయ్యలేదు

## - అశ్వాపురం మండల పరిషత్ కార్యాలయం యుడిసి: ఆర్ పద్మావతి

**(నేషనలిస్ట్ వాయిస్)మార్చి 23, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయమునకు ఎదురుగా ఉన్న రైతు వేదిక భవనం లో ప్రతి సోమవారం నాడు నిర్వయించే ప్రజాపాలన గతంలో మాదిగిరనే వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కొంత మంది మీడియా మిత్రులు యుడిసి పద్మావతి ని వివరణా అడుగుగా తెలంగాణ ప్రభుత్వం మార్చి నెల చివరి వరకు ఏమైనా తెలంగాణ దళిత నిరుద్యోగుల కోసం 60 నుండి 90 శాతం వరకు సబ్సిడీ కల్పిస్తూ ఈ, వాహనం నుండి సోలార్ సిస్టం వరకు రుణాలు మంజూరు చేస్తున్నాయని సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి అని వివరణ కోరగా ఆమె తక్షణమే స్పందిస్తూ అటువంటి ఉత్తర్వులు మా కార్యాలయాలకు అందలేదని, మా కలెక్టర్ కార్యాలయం నిబంధనల మేరకు అర్హులైన వారికి మాత్రమే వర్తింపు చర్యల ప్రకారమే పని చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

# కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నాగులమ్మ వైభవోపేతంగా నాగులమ్మ జాతర మహోత్సవం

## దర్శించుకొని పూజలు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**నేషనలిస్ట్ వాయిస్కోరుట్ల, మార్చి 23:**

కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే కోరుట్ల మండలంలోని నాగులపేట నాగులమ్మ జాతర మహోత్సవం సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. నాగులమ్మ జాతర మహోత్సవశీలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగులమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జువ్వాడి కృష్ణారావు కు అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, బ్రహ్మన్నగారి కిషన్ శర్మ వేదోక్తంగాపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాగులమ్మ అమ్మ దయ ఉంటే ప్రజలశీతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్లమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, మంతెన గంగనర్సయ్య, నవీన్ రెడ్డి, స్వామి, వెంకటి, వెంకటేష్ గౌడ్, శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ఈదులగట్టెపల్లి గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

## సర్వీస్ రోడ్డు నిర్మాణంపై స్థలం పరిశీలన..

## గ్రామస్తుల విన్నపానికి జిల్లా కలెక్టర్ సానుకూల స్పందన.

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఈదులగట్టెపల్లిగ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. వరంగల్ నుంచి కరీంనగర్ వరకు చేపట్టిన ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఈదులగట్టెపల్లి స్టేజ్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు ఎప్పటినుంచో విన్నవిస్తున్నారు. రోడ్డు సమస్య తీర్చాలని విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నేషనల్ హైవేస్ అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లి వద్ద ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై అధికారులను వివరాలు తెలుసుకున్నారు. సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై సాధ్యా సాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సర్వీస్ రోడ్ నిర్మించి అంశంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. గ్రామస్తులకు మాత్రం రహదారి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ఆ విధంగా అధికారులు ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామస్తులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు సూచించారు. సర్వీస్ రోడ్డు విషయంలో గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ ఆర్డిఓ మహేశ్వర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతుల ప్రభుత్వం రైతన్నలకు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ గిరిజన ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ అధ్యక్షులు పాలేరు ప్రెసిడెంట్ భూక్యా భిక్షపతి రాథోడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**



రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేసి రైతులకు అండగా నిలవడం పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ గిరిజన కోఆర్డినేటర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలేరు నియోజకవర్గం లంబాడి గిరిజన ప్రెసిడెంట్ నాయకులు భూక్యా భిక్షపతి రాథోడ్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఇది రైతు ప్రభుత్వమని కొనియాడారు. వానాకాలం రైతు భరోసా రైతుల ఖాతా ల్లో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఎండా కాలం రైతులకు పంటల పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో ప్రభుత్వం ముందుందన్నారు. సకాలంలో రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు,

# బిఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) నియామకంపార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

## బిఎస్పి జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్

**హుజురాబాద్ మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్**



బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ బాధ్యతలను జమ్మికుంట ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)కు అప్పగిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ప్రకటించారు. సోమవారం హుజురాబాద్‌లో నిర్వహించిన బిఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు అధికారికంగా ప్రకటించి, ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. హుజురాబాద్ సెగ్మెంట్లో బహుజన సమాజ్ పార్టీని శక్తివంతమైన శక్తిగా తీర్చిదిద్దాలని, బహుజన రాజ్యాధికార లక్ష్యంతో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. డాక్టర్ అంబాల ప్రభాకర్ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**శుభాకాంక్షల వెల్లువ:**

నూతనంగా నియామితులైన డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)ను బిఎస్పీ జోనల్ ఇంచార్జి దొడ్డే సమ్మయ్య, సీనియర్ నాయకులు దొడ్డే శ్రీనివాస్, మారపల్లి మొగిలయ్య, వేల్పుల మల్లేష్, పల్లె ప్రశాంత్ గౌడ్, కప్పల రవికుమార్ అభినందించారు. అలాగే నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, గిన్నారపు మహేందర్, ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్, ఈదునూరి రమేష్, రాచపల్లి రమేష్, దాసరపు మహేందర్, కోరె రంజిత్, బత్తిని సాగర్, మారముల్ల సదయ్య, కండే తిరుపతి, మామిండ్ల మల్లయ్య మరియు బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామేశ్వరంబండ మల్లన్న గుట్ట జాతరలో పాల్గొన్న : ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ గ్రామ పరిధిలో గల మల్లన్న గుట్ట స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, కౌన్సిలర్ అంతిరెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భూదాన్ భూముల కేసులో మరో నలుగురు కీలక నిందుతులు అరెస్ట్: టౌన్ ఏసీపీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 23**

ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై సి ఆర్. నెంబర్. 101/2026, యు/ఎస్ 111 (1) (2), 318(4) తీ/డబ్ల్యూ 3(5) ఆఫ్ బీ ఎన్ ఎస్ 2023 క్రింద గతంలో ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులో మరో నలుగురు కీలక నిందుతులైన 1.కల్తీ రామచంద్రయ్య 2. బాణాల లక్ష్మణ చారి 3. చిప్పనపల్లి వీరయ్య 4. కుంజా కృష్ణయ్య ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఆయా కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఈ కేసు లో ప్రధాన నిందుతులైన 1) పోలెబోయిన ముత్తయ్య, 2)బల్లి శ్రీనివాస్, 3)కొప్పెర వెంకన్న, 4)కొట్టే బసు,5) సంపంగి వెంకటాచలం, లను మెజిస్ట్రేట్ అనుమతి తో పోలీస్ కస్టడీపై తీసుకొచ్చి విచారించిన అనంతరం సోమవారం తిరిగి జ్యుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదహారు (16) మంది నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, నిందుతుల అక్రమ అస్తులను గుర్తించి వాటిని చట్ట ప్రకారంగా స్వాధీనం పర్చుకొనుటకు ప్రక్రియ కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.




# జాటోతు హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ మండల కార్యదర్శి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 23.**

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్ ఈ మధ్యకాలంలో మృత్యువాత పడడంతో వారి కుటుంబాన్ని సోమవారం బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు పరామర్శించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయిని ఇంద్రారెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి, నాయకులు ఆడెపు జై,పోలబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.




# బహిరంగంగా మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు

**చిట్యాల, మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్న్యూస్**

చిట్యాల మండల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి చిట్యాల మండలంలోని బౌసింగ్ పల్లి గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రోడ్డు పక్కన బహిరంగంగా మద్యం సేవిస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని అదే గ్రామానికి చెందిన సలుపుల వేణు మరియు సాధం భాస్కర్ లుగా గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగా మద్యం సేవిస్తున్నందుకు గాను వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు గ్రామాల శివార్లలో, నిర్మానుష్య ప్రాంతాల్లో మద్యం సేవించే వారిపై నిఘా ఉంచడానికి ప్రతిరోజూ పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. బహిరంగ మద్యపానం వల్ల అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని, ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు.



# ఘనంగా అభయాంజనేయ స్వామి నాలుగవ వార్షికోత్సవం

## బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో వార్షిక ఉత్సవాలు.

**శంషాబాద్. మార్చి 23. నేషనలిస్ట్ వాయిస్.**



శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి నాలుగవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి దేవాలయం సమీపంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభయాంజనేయ స్వామి భారీ విగ్రహానికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన భారీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద వార్షిక పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుచరిత- బొక్క వేణుగోపాల్ దంపతులు అభయాంజనేయ స్వామికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్షికోత్సవంలొ శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి బూర్కుంట సతీష్. బిజెపి నాయకుడు నాన్న వాళ్ల కుమార్ యాదవ్. కనకమామిడి కిట్టు. సునీగంటి సిద్ధులు. బూర్కుంట గోపాల్. బూర్కుంట సంజీవ. నర్కూడ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్ , లింగం శ్రీశైలం , గాజుల సతీష్ , కూరగాయల కృష్ణ , నీరటి రాజు, లింగం నరసింహ , మల్లేష్ యాదవ్, గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారంలో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన సర్పంచ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 23.**

బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం మెగా హెల్త్ క్యాంప్ ను బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.గర్భిణీకి సంబంధించిన పరీక్షలు,అలాగే రక్త పోటు,షుగర్ పరీక్షలు,క్షయ పరీక్షలు లాంటి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం పిహెచ్ సి డాక్టర్ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, ఫార్మాసిస్ట్ రామనర్సయ్య, జయరామ్, గుగులోత్ కిషన్ నాయక్,నాయిని శ్రీనివాస్ రెడ్డి,మండా రేణుక,ఆకునూరు సూర్యానారాయణ, కంకటి నారాయణ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# మెట్ పల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## - పట్టుబడిన వారిలో ఏఎస్ఐ, రిటైర్ ఉద్యోగి,కాంగ్రెస్ నాయకుడు దొరికినట్లు సమాచారం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి23)**

పట్టణంలోని ఆదర్శనగర్లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ మేరకు పట్టుబడిన వారిలో సర్కిల్ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి పేకాటను ప్రోత్సహిస్తూ పలువురితో పేకాట ఆడుతున్నట్లు గుర్తించినట్లు సమాచారం. అలాగే గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన వ్యక్తి,అధికార పార్టీకి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు కూడా పేకాటడంతో పోలీసులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. కాగా ఈ దాడిలో రూ.9300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు పేకాట స్థావరంపై దాడికి వేళ్లే పోలీసే జూదమాడుతూ చిక్కడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కాగా సదరు ఉద్యోగిపై పోలీస్ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. సదరు ఏఎస్ఐపై ఉన్నతాధికారులకు రిపోర్టును చేసినట్లు తెలిసింది. కాగా ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన నాయకులు, అధికారులే ఇలా పేకాట ఆడటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు స్పందించి పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

## 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్

తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రారడ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే దయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు.ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.


# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శు భాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రౌడీ జనార్దన్ మూవీ కోసం విజయ్ కసరత్తు

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.





## నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి

గాయని మంగ్లీ ప్రకటన విడుదల

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వార్ి÷నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు,÷నాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు.ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్-ఇండియా చిత్రం ఐఆ: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.


PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656